విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 09, ఫిబ్రవరి 2023

నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయకపోతే సహించేది లేదు

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న నారాయణ కళాశాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్ఐఓ సురేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయ్ స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఏపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రాఘవేంద్ర,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమాఖ్య సురేష్ యాదవ్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాలలో భవ్యశ్రీ అనే విద్యార్థిని ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతోందని ఫీజు చెల్లించడం ఆలస్యమైందని యాజమాన్యం వేదింపులకు గరి చేశారన్నారు. 12 వేల 820 రూపాయలు చెల్లించాల్సి ఉండగా విద్యార్థి తల్లి దండ్రులు వెంటనే 10వేల రూపాయలు చెల్లించారని గుర్తు చేశారు. కేవలం 2వేల 820 రూపాయలు చెల్లించాల్సి ఉండడంతో ప్రతిరోజు విద్యార్థినిని తోటి విద్యార్థుల ఎదుట వేధించారని దీంతో మనస్థాపానికి గురై కళాశాల భవనం పైనుండి దూకి విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. అమ్మాయి పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరులో చికిత్స అందిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. నారాయణ విద్యాసంస్థలలో ఫీజుల పేర్లతో విద్యార్థులను పరీక్షలకు హాజరు కానివ్వకుండా వేధిస్తున్నారని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్,నాయకులు ఆనంద్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం టౌన్ : నారాయణ విద్యా సంస్థలను తక్షణం ప్రభుత్వం చర్య తీసుకొని నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు, ఎఫ్ఐ వంశి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ ఉపాధ్యక్షులు క్రాంతి, ఓం ప్రకాష్, సాయి, నితీష్, ధనుష్, భాష, ఉదయ్, వంశీ, రాంబాబు, రుద్రేశ్ తదితరులు పాల్గొన్నారు.

గోరుముద్ద అమలులో ప్రభుత్వం వైఫల్యం

విశాలాంధ్ర - కణేకల్లు : కణేకల్లు మండలం వివిధ గ్రామాల పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలో భోజనం నాణ్యతను పరిశీలిస్తున్న ఏఐఎస్ఎఫ్ కనేకల్ మండల కార్యదర్శి శాంత రాజ్. ఈ కార్యక్రమంలో భాగంగా శాంత రాజు మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఏఐఎస్ఎఫ్ కనేకల్ మండల కార్యదర్శి శాంత రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కల్వకుర్తి గ్రామం లో ఉన్నటువంటి ఎం పి యు పి స్కూల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. ఈ సందర్భంగా శాంత రాజు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం విషయంపై పరిశీలించి మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాలకు చదువు చెబుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భోజనం మాత్రం నీళ్ల చారు, నాసిరకం బియ్యంతో అన్నం పెట్టడం దుర్మార్గమన్నారు. జిల్లాలో ఉన్నటువంటి విద్యాధికారులు మధ్యాహ్న భోజన పథకాన్ని విచారణ జరపాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని శాంత రాజ్ డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో విద్యార్థులు అందరినీ కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐఎస్ఎఫ్గా డిమాండ్ చేస్తున్నాం. ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - రాప్తాడు : సచివాలయాల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఎంపీడీఓ సాల్మన్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని ప్రసన్నాయపల్లి - 1, 2 గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. అదేవిధంగా రికార్డులను పరిశీలించారు. బయోమెట్రిక్ అటెండెన్సును పరిశీలించి ప్రతి రోజూ మూడుసార్లు కచ్చితంగా బయోమెట్రిక్ వేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్దేశించిన స్పందన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున,కల్పన ఉన్నారు.

విదేశీ విద్యను దూరం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర - గుంతకల్లు : విదేశీ విద్యను వైసిపి ప్రభుత్వం దూరం చేస్తున్నారని టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మొదటిగా అంబేద్కర్ కూడలి వద్ద టిడిపి నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం మండల తాహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన చేపట్టి తాహసిల్దార్ బి.రాముకి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా పవన్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత విదేశీ విద్యాను దూరం చేయడమే కాకుండా టీడీపీ పై బురదజల్లే విమర్శలు చేయడం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 210మంది విద్యార్థులు కూడా విదేశీ విద్యాని పొందితే.. టిడిపి హయాంలో 4వేల మంది విదేశీ విద్యను పొందారన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కేశప్ప, మాజీ ఎంపిటిసి తలారి మస్తానప్ప,మాజీ ఎంపీపీ అడ్వకేట్ ప్రతాప్ నాయుడు, టిడిపి తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు వాల్మీకి రాము,టిడిపి సర్పంచ్ అభ్యర్థి ఎస్ .రంజాన్, టిడిపి యువ నాయకులు తలారిశివరమేష్,నాయకులుగుణశేఖర్, పులికొండ, అంజలి, పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమానికి సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-గుంతకల్లు : టిపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విడివిడిగా జరుగుతున్న రెండు వివాహాలకు టిపిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు తలారి పరుశురాముడు వధూవరుల కుటుంబానికి పెళ్లి సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిపిఆర్ ట్రస్ట్ స్థాపించి నేటికీ అనునిత్యం సేవలు అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 200 ల పైచిలుకు వధూవరుల పెళ్లి వివాహాలకు తోడ్పాటును అందించడం జరిగింది అన్నారు ఈ సేవాకార్యక్రమంలో హిందూ ముస్లిం క్రిస్టియన్స్ అనే భేదాలు లేకుండా అందరికీ సమానంగా సేవనందించ మన్నారు. వధూవరుల తల్లిదండ్రులు పాత గుంతకల్లు లక్ష్మీదేవి,కొనకొండ్ల గ్రామస్తులు రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పప్పు శనగను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : రైతులు పండించిన పప్పు సెనగను ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని కోరుతూ బుధవారం ఉరవకొండ మార్కెట్ యార్డులో రైతులు నిరసన తెలిపారు. పప్పు సెనగకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ సంవత్సరం పెద్ద సంఖ్యలో పప్పు సెనగ దిగుబడి వచ్చిందని, అయితే గిట్టుబాటు ధర లేక రైతులు పప్పు శనగను అమ్ముకోలేక పొలాల వద్ద రాశులు పోసుకొని ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పప్పు సెనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అలాగే ప్రస్తుతం మార్కెట్లో క్వింటాలు ధర కేవలం 4400 ఉందని, దీనివల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున ప్రభుత్వం 6600 రూపాయలకు కొనుగోలు చేసి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం రైతుల పండించిన పంటలను తామే కొనుగోలు చేస్తామని, గిట్టబాటు ధర కూడా కల్పిస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. రైతులు చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానికి రైతు సంఘం నాయకులు మధుసూదన్ నాయుడు తదితరులు సంఘీభావం తెలిపారు.రైతు సంఘం నాయకులు మురళి, వీరాంజనేయులు, సిద్ధప్ప రైతులు పాల్గొన్నారు.

భక్తుల అన్నదాన కార్యక్రమానికి వితరణ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైల బ్ర మంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి కాలినడకగా వెళ్లే శివ మాలధారణ ధరించిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు బుధవారం మండలంలోని దేవగిరి గ్రామం నుండి గ్రామస్తులు వితరణ అందించారు. గత 12 ఏళ్లుగా ప్రతి సంవత్సరం కర్నూలు జిల్లా కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ సమీపంలోని సాయిబాబా దేవాలయం వద్ద కాలినడక గా వెళ్లే శ్రీశైలం శివ భక్త మాల ధారణ లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు 25 క్వింటాళ్ల బియ్యము, 300 కేజీల పామాయిల్, 10 క్వింటాళ్లు బ్యాళ్లు, ఐదు క్వింటాళ్లు చక్కెర, ఐదు క్వింటాళ్లు బెల్లం, ఇతర వస్తువులు, ఐదు లక్షల రూపాయలు విలువ కలిగే సామాగ్రిని దేవగిరి గ్రామ ప్రజలు మరియు భక్తులు తరలించారు. ఈ నెల 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు శివ భక్త మాల ధారణ లకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

శనగపప్పు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

విశాలాంధ్ర-యాడికి : నేటి నుండి అన్ని రైతు భరోసా కేంద్రాలలో శనగ పప్పు కొనుగోలుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలు అవుతుందని బుధవారం మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్ పప్పు శనగకు రూ 5,335 రూపాయలు మద్దతు ధర ప్రకటించడం జరిగిందని కావున ప్రభుత్వానికి పప్పు శనగ అమ్మదలచకున్న రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు వచ్చు రైతులు భూమి పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు తప్పకుండా తీసుకురావాలన్నారు.మండలంలో సుమారుగా 1,196 మంది రైతులు 4724 ఎకరాలలో సాగు చేస్తున్నారని, పప్పు శనగ దిగుబడి కనిష్టంగా 10 టన్నులు గరిష్టంగా 15 టన్నులు రికార్డ్ అయిందన్నారు.

పేటెంట్ హక్కులను సాధించిన సివిల్ ఇంజనీరింగ్

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ ఆచార్య హెచ్. సుదర్శనరావు, ఆచార్య వైశాలి జి. ఘోర్పడే మెథడ్ ఫర్ ప్రిపరేషన్ ఆఫ్ బ్యాక్టీరియల్ కాన్సెప్ట్ విత్ సెల్ఫ్ హీల్డింగ్ ఎబిలిటీ అండ్ ప్రోడక్ట్ తీరి అనే అంశంపై ఇండియన్ పేటెంట్ మంజురైనట్లు ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఆచార్య హెచ్. సుదర్శనరావు, ఆచార్య వైశాలి జి. ఘోర్పడే ని సన్మానించారు. అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ ఇటువంటి పేటెంట్ మంజూరు అవ్వడం యూనివర్సిటీకీ, కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. ముఖ్యంగా యువ అధ్యాపకులు మరిన్ని పేటెంట్స్ మంజురయ్యే విధంగా కృషి చెయ్యాలని తెలిపారు. వర్శిటీ లోని అధ్యాపకులు మంచి పరిశోధనలు, జర్నల్స్ పబ్లిస్ చేస్తున్నారని, వాటిని పేటెంట్స్ మంజురయ్యే విధంగా కృషి చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా హెచ్. సుదర్శన్ రావు మాట్లాడుతూ కాంక్రీట్ లో పగుళ్ళు ఏర్పడుతాయని, వాటిలోకి నీళ్ళు వెళ్ళుతాయని దాని వలన కాంక్రీట్ దెబ్బతినడం జరుగుతుందని, అందువలన ఈ బ్యాక్టీరియాను కాంక్రీట్ లోకి పంపిస్తే పగుళ్ళు ఏర్పడకుండా నివారిస్తాయని. దాని వలన కాంక్రీట్ ఎక్కువ కాలం మన్నిక వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, ఓ ఎస్ డి వీ సి ఆచార్య యన్. దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య వి. సుమలత, ఆచార్య ఇ. కేశవ రెడ్డి, ఆచార్య సి. శోభాబిందు, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య సుబ్బారెడ్డి, ఆచార్య ఎ. సురేష్ బాబు, ఆచార్య పద్మ సువర్ణ, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ బి. దుర్గా ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. సుజాత, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భవాని, పిఆర్ఓ డాక్టర్ యం. రామశేఖరరెడ్డి అభినందనలు తెలిపారు.

ఇన్చార్జి ఎంపీడీవోగా చంద్రమౌళి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ ఇంచార్జ్ ఎంపీడీఓగా చంద్రమౌళి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ అమృతరాజు జిల్లా పరిషత్ కార్యాలయంలోకు బదిలీ కావడంతో వజ్రకరూర్ ఎంపీడీఓ గా ఉన్న చంద్రమౌళి ని ఉరవకొండ ఎంపీడీఓగా జిల్లా పరిషత్ సీఈఓ భాస్కర్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. దీంతో బుధవారం ఆయన ఉరవకొండ ఎంపీడీఓ గా బాధ్యతలు తీసుకున్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ దంపతుల సన్మానం

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల అభివృద్ధికి తగు కృషి చేస్తానని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి దంపతులు ఎంపీపీ కరణం పుష్పావతికి హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ శివరాంరెడ్డి ఆయన సతీమణి ఉమాదేవమ్మలను బుధవారం మర్యాద పూర్వకంగా ఎంపీపీ కరణం పుష్పావతి భీంరెడ్డి కలిశారు. శివరాంరెడ్డి దంపతులను ఎంపీపీ ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి శాలువలు కప్పి సన్మానించారు ఎంపీపీపీ పుష్పావతి విడపనకల్ మండల అభివృద్ధికి సహకరించాలని, మండల అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వ పెద్దలతో చర్చించాలని అభ్యర్థించగాఎమ్మెల్సీ శివరాంరెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆదర్శ మండలంగా తీర్చిదిద్దే విధంగా అవసరమైనన్ని నిధులు కేటాయిస్తామని ఎంపీపీకి శివరాంరెడ్డి దంపతులు హామీ ఇచ్చారు. విడపనకల్లో హెచ్ఎల్సీ కాలువ ఆధునికరణ పనులకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంది. ఆధునికరణ కోసం తగినన్ని నిధులు కేటాయిస్తే రైతులు పెద్ద ఎత్తున బాగుపడతారని తెలిపారు. పాల్తూరు మాలింగ, మాజీ ఎంపిటీసి ఓబులేసు, ముస్తూర్, ఎర్రిస్వామి, అర్జున్,భీమ్ రెడ్డి,ఓబులేసు, కేశన్న, చీకలగురుకి ఓబులేసు, సురేంద్ర తదితరులు హాజరై సత్కరించారు.

అక్రమ అరెస్టులతో మున్సిపల్ వర్కర్ల ఉద్యమాన్ని ఆపలేరు

విశాలాంధ్ర-విడపనకల్లు : మున్సిపల్ వర్కర్లకు ముఖ హాజరు పట్టిక వేసే పద్ధతి సాధ్యం కాదని వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చెన్న రాయుడు అన్నారు. మున్సిపల్ వర్కర్లతో కలసి బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆర్డీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బయలుదేరినా చెన్నరాయుడు విడపనకల్లు పోలీసులు ముందస్తు అరెస్టు చేసిపోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టు చేసిన ఉద్యమం ఆగదు అని, మున్సిపల్ కార్మికులు ఫీల్డ్ మీద తిరిగే మున్సిపల్ కార్మికులకు ముఖ హాజరు పట్టిక వేసే పద్ధతి సాధ్యంకాదని, జీతాలకు భద్రత లేకుండా పోతుందని, కార్మికులు వాపోతుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ముఖ హాజరు పట్టిక పై అభ్యంతరం వ్యక్తం చేసిన కడప, రాయచోటి, మదనపల్లె, డోన్, అనంతపురం తదితర జిల్లాల్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టులకు పాల్పడడంతో ఉద్యోగ,కార్మికులపట్ల రాష్ట్ర ప్రభుత్వం తన నియంతృత్వ ధోరణిని నిరూపించు కుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థుల సమయాన్ని కుదించడం దుర్మార్గం

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్ : విద్యార్థుల సమయాన్ని ఇప్పుడు కేవలం 3సంవత్సరాల్లకే పరిమితం యూనివర్సిటీ దానిని గతంలో తొమ్మిది సంవత్సరాల సమయాన్ని ఎలా ఉంటే అలా కొనసాగించాలని నిరసన తెలియజేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు అంజి, ఏఐవైఎఫ్ తాలూకా ప్రధాన కార్యదర్శి కోట్రెష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివ మాట్లాడుతూ గతంలో డిగ్రీ అయిపోయి ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ రాయడానికి 9 సంవత్సరాలు ఉన్నటువంటి సమయాన్ని ఈ సంవత్సరం జనవరిలో 24వ తేదిన రోజున ఐదు సంవత్సరాలకు కుదిచడం జరిగింది. 2014-15-16-17 సంవత్సరాలకు చెందిన గవర్నమెంట్ ప్రైవేట్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు దాదాపు 14నియోజకవర్గాల్లో కూడా కొన్ని వేలమంది ఉండడం జరుగుతుంది. వారందరివి కూడా 1సబ్జెక్టు లేదా 2 సబ్జెక్టులు మాత్రమే ఉన్నాయి.విసికి,ఎగ్జామ్ కంట్రోల్‌కి తెలియజేస్తున్నాం. పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి రాజు, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు కుమార్ నాయక్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అంజి, తాలూ కు ఆర్గనైజింగ్ కార్యదర్శి వంశీ,నాయకులునిఖిల్, వీరేష్,సంతోష్, వంశీ, ప్రవీణ్, శ్రీకాంత్, హనుమంత్, రాయుడు, ఫెయిల్ అయిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు గురిచేస్తున్న డిఈ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గుంతకల్లు : మున్సిపాలిటీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిపై డిఈ హేమచంద్ర లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్ బుధవారం మున్సిపల్ ఎం ఈ విశ్వనాథ్ కి వినతిపత్రాన్ని సమర్పించి నిరసన చేపట్టారు.బి.సురేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఇంజనీర్ సెక్షన్‌లో డిఈగా విధులు నిర్వహిస్తున్న హేమచంద్ర కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు సచివాలయం వార్డుల మహిళా ఉద్యోగులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధిస్తూ తన వికృత చేష్టలతో మహిళా ఉద్యోగులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాడని ఇలాంటి నీచుడు దుర్మార్గుడు అయినా హేమచంద్ర పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి చిన్న ,పి ఓ డబ్ల్యు నియోజవర్గం కార్యదర్శి ఆశాబి, ఐ ఎఫ్ టి యు నియోజవర్గం అధ్యక్షులు శ్రీరాములు, పట్టణ పేదల సంఘం అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి జిలాన్, సభ్యులు రఘునాథ్ రెడ్డి, సత్తార్, గోపి, షేక్షావలి ,భాష ,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనరుకు అభినందనలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : సచివాలయం మండల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డికి గొడిసిలపల్లి సచివాలయం కన్వీనర్లకు కు అభినందనలు తెలిపారు. బుధవారం మండలంలోని గొడిసిలపల్లి గ్రామ సచివాలయం పరిధిలో గల సచివాల యం సిబ్బంది మరియు వాలంటీర్స్ నూతనంగా ఎన్నికయిన డి. హీరేహాళ్ మండల సచివాలయం కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసారు. గోడిసిలపల్లి సచివాలయం నూతనంగా ఎన్నికయిన కన్వీనర్లు బండి రామక్రిష్ణరెడ్డి, గుడ్డం శారద, బోయ అశోక్ లకు కేక్ కట్ చేసి పూలమాలతో శాలువాలు తో అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అభినందన సభలో గ్రామ సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కర్ బాబు, జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు పి. రవీంద్రనాథ్రెడ్డి, నూతన మండల సచివాలయం కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, గొడిసిల పల్లి సచివాలయం కన్వీనర్లు బండి రామక్రిష్ణరెడ్డి, గుడ్డం శారద, బోయ అశోక్, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి బి. రాజు, వాలంటీర్స్ విద్యా కమిటీ చైర్మన్ బోయ వన్నూరస్వామి, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు విజయ్ భాస్కర్, భీమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-ఉరవకొండ : అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా నవరత్నాల్లోనే భాగమైన సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ఉరవకొండ మండలంలోని చిన్న మూస్టురు గ్రామంలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని సంక్షేమ పథకాలు పేదలకు లేవని అని తెలిపారు అనంతరం మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. పలువురు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయన వెంట మండల వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

అనారోగ్యంతో గుత్తి తహశీల్దార్ మృతి

విశాలాంధ్ర - గుంతకల్లు : గుత్తిలో తాహశీల్దార్ గా విదులు నిర్వహిస్తున్న హాజీవలి బుధవారం అనారోగ్యంతో అనంతపురంలో కిమ్స్ సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గతంలో గుంతకల్లు మండల డిప్యూటీ తాహశీల్దార్ విధులు నిర్వహించారు. రెవెన్యూ అసోసియేషన్ నియోజవర్గం అధ్యక్షుడు గుంతకల్లు తాహశీల్దార్ బి.రాము ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా అనంతపురంలోని ఆయన నివాసానికి గుంతకల్లు యువ నాయకుడు మంజునాథ్ రెడ్డి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పారిశ్రామిక వేత్తలకు అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలో ఎంపీడీవో సమావేశ భవనంలో బుధవారం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎడీకె.రాజశేఖర్ రెడ్డి,ఎ డీ,కే. విఐబిడీ. ఐజయ మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలను ఏర్పాటుచేసి విజయవంతంగా నడపగలమనే సంకల్పంతో ఉండాలన్నారు. ఏజెన్సీలో ఇటుకుల తయారీ, పైపుల తయారీ, చిక్కీలు యూనిట్లు నెలకొల్పితే ప్రోత్సహిస్తా మన్నారు.ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం పథకంలో అందిస్తున్న రుణాలు, వడ్డీ రాయితీలను ఆయన వివరించారు. ఏ పరిశ్రమ పెడతామో ముందుగానే నిర్ణయించుకుని ప్రాజెక్టు రిపోర్టు సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాంకులు టర్మ్‌లోను, వర్కింగ్ క్యాపిటల్ మంజూరు చేస్తాయన్నారు.ఐపిఓ దుర్గేష్ పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులు లేని సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - శింగనమల : ప్రజా సమస్యల తీర్చలేని మండలజనరల్ బాడీ సమావేశాలెందుకని బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన స్పెషల్ ఆఫీసర్ ఉమా శంకరమ్మ, ఎంపీడీవో నిర్మలా కుమారి ల ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ హాజరైనా ప్రజా ప్రతినిధులైన ఎంపీటీసీలు, జడ్పిటిసి, పంచాయతీ సర్పంచులు అధిక సంఖ్యలో హాజరు కాలేకపోయారు.ప్రజా సమస్యలపైప్రజా ప్రతినిధులే అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నాను పెడచెవిని పెడుతున్నారని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధుల మాటలు కూడా ఆలకించలేని అధికారులు ప్రజలకేమీ న్యాయం చేస్తారని, హాజరైనప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేస్తే అక్కడున్న సిబ్బంది ప్రజా ప్రతినిధుల మాటలు పెడచెవిన పెడుతున్నారని, సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులను గుర్తించాలంటే ప్రజా ప్రతినిధులు గుర్తుకు రారా?మాకు తెలియ చెప్పాల్సిన బాధ్యత అధికారులకు లేదా? ప్రజా ప్రతినిధులు గుర్తుకు రారా? అని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లుప్రజలకు తెలియజేశాల్సిన బాధ్యత లేదా?అని మండిపడ్డారు. అన్నిశాఖల అధికారులు,ఎంపీటీసీలు,సర్పంచులు పాల్గొన్నారు.

కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

విశాలాంధ్ర-విడపనకల్లు : మండలం గడేకల్ గ్రామంలో ఉన్న ఐదవ వార్డు బీసీ కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుండి విద్యుత్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆ కాలనీవాసులు విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీంరెడ్డి మరియు సర్పంచ్ సుశీల ఉమాశంకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో ఎంపీపీ మాట్లాడి ఆ కాలనీకి ఎనిమిది విద్యుత్ స్తంభాలును మంజూరు చేపించి బుధవారం కాలనీలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. త్వరలోనే విద్యుత్ లైన్లు కూడా లాగుతామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు మాట్లాడుతూ దాదాపు 8 సంవత్సరాల నుండి కర్రల సహాయంతో విద్యుత్ వైర్లులాక్కొని విద్యుత్ ఉపయోగించుకునేవారమని, ప్రజాప్రతినిధుల మరియు అధికారుల వల్ల మాకాలనీకి కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని, త్వరలోనే విద్యుత్ లైన్లు లాగుతామని తెలిపినందుకు బీసీ కాలనీవాసులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఓబులేష్, హంపయ్య, ప్రసాద్, ఉమాశంకర్, సురేష్ యాదవ్, వెంకటేష్, రామన్న, రామాంజనేయులు, రాముడు పాల్గొన్నారు.

భూ పంపిణీలో దళితులకు ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-కూడేరు : మండలం స్థానిక తాహసిల్దార్ కార్యాలయం ముందు ఎనిమిదో విడత భూ పంపిణీలో దళితులకు ప్రాధాన్యత కల్పించాలని బుధవారం ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమి లేని ఎస్సీ, ఎస్టీ నిరుపేదలకు ప్రతి కుటుంబానికి మూడు ఎకరంలు చేయాలని, భూ పంపిణీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి అర్హులైన భూమిలేని నిరుపేదలకే ప్రాధాన్యాలు కల్పించాలని, కోనేటి రంగారావు సిఫార్సులపేరు మేరకు ప్రతి నిరుపేద దళిత కుటుంబానికి చేపట్టి ఎస్సీ, ఎస్టీల ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని, లేనిపక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి జేఏసీ సాకే హరి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్న, ఎమ్మార్పీఎస్ రమేష్, రామకృష్ణ, నారాయణస్వామి, ముత్యాలప్ప, ధనుంజయ, వెంకటేష్, కిరణ్, శివ, జ్ఞానేశ్వర్ తదితరులు పెద్ద ఎత్తున దళితులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువవుతున్న సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - గుంతకల్లు : నేరుగా ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు అందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నాడని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఏడవ వార్డు వైయస్సార్సీపి కౌన్సిలర్ లింగన్న ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథులు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసు కుని ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంపై చర్చించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందేందుకు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చాడని తెలిపారు ప్రతి ఒక్కరు ఎటువంటి సమస్య అయినా తమ దృష్టికి తీసుకురావా లని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ భవాని,వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, మైమున్ బి, కమిషనర్ బండి శేషన్న, వైసీపీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, జింకల రామాంజనేయులు,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భీమ లింగప్ప, ఎద్దుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జయ మంగలి నదిలో ఇసుక రిచ్ వద్దు

విశాలాంధ్ర - హిందూపురం: పరిగి మండలం కాలువపల్లి గ్రామ సమీపంలో ఉన్న జయ మంగలి నదిలో ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్న ఇసుక రిచ్ వద్దని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, గతంలో ఇసుకరిచ్ ఏర్పాటు చేయాలనే ప్రయత్నం జరిగిందని, ఇప్పుడు ఇసుకరీచ్ ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని, వెంటనే దీన్ని ఆపాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. జైమంగలి నదిలో భూగర్భ జలాలు అడుగంటిపోయి చుట్టుపక్కల గ్రామాలకు నీటి ఎద్దడి ఏర్పడుతుందని గ్రామస్తులు తెలిపారు. గతంలో ఇక్కడ ఇసుకరీచ్ ఏర్పాటు చేశారని, ప్రస్తుతం గ్రామంలోని రైతులు ప్రజలు వెంటనే ఇసుక రీచ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జయ మంగలి, పెన్నా నదిల్లాంటి జీవనాధులను కాపాడాలని, అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని, సిపిఐ ఆధ్వర్యంలో గతవారం నుండి ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ స్పందించి వీటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జయమంగళీ నది లో ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జయ మంగలి నది వద్ద ఆందోళన చేపట్టారు. సిపిఐ నాయకులు ఇస్మాయిల్, కృష్ణ ,బాబు, ఫక్రుద్దీన్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటేష్, శివ, సిద్ధ రాజు, పాల్గొన్నారు.

భూ పంపిణీ చేపట్టాలని వ్యక్తిగత అర్జీలు

విశాలాంధ్ర - పెనుకొండ : నగర పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డి పల్లి సచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలతో ధర్నా. సాగు దారులందరికి అసైన్మెంట్ చేసి భూ పంపిణీ చేయాలని నినాదాలు చేస్తూ ఇస్లాపురం గ్రామానికి చెందిన దళితుల మరియు వెనకబడిన వర్గాలకు చెందిన భూమిలేని 120 నిరుపేద కుటుంబాల వారు గొందిపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 164 నందు సాగు దాదాపు 300 ఎకరాలు చేసుకుంటున్నారు. పరిశీలించి సాగుదారు లందరికీ ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన 8వ విడత భూ పంపిణీలో అసైన్మెంట్ చేసి ప్రతి పేదవానికి పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చే విధంగా భూమి పంచాలని, అందుకు సంబంధించిన సాగుదారులతో వ్యక్తిగత అర్జీలు సచివాలయలం లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్క అర్జీని ఆన్లైన్ చేసి స్పందన రసీదు ఇవ్వాలని సచివాలయం కార్యదర్శిని డిమాండ్ చేయగా స్పందించిన సచివాలయం కార్యదర్శి సంబంధిత సచివాలయ అధికారికి పంపించి అందుకు సంబంధించిన రెవెన్యూ అధికారులతో విచారణకు ఆదేశించి ఈ లోపు ప్రతి ఒక్క అర్జీదారునికి స్పందన రసీదులు 2రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు జయంతి, రామాంజనమ్మ, సాగుదారులు రాజు, బైలాంజనేయులు, అంజి,రాజశేఖర్, నాగరాజు,సురేష్, రత్నమ్మ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లో పట్టు గూళ్ల పరిశీలన

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్లో ఏపీ రైతు జిల్లా సంఘం బృందం బుధవారం పట్టుగూళ్ళను పరిశీలించి రైతులతో వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి. రమణ మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు ఇన్సెంటివ్ చెల్లించేదని, రైతులకు కొంత ఊరట ఉండేదని, గత రెండు సంవత్సరాలుగా రైతులకు చెల్లించాల్సిన ఇన్సెంటివ్ చెల్లించక పోవడంతో, రైతులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం నుంచి రైతులకు హిందూపురం మార్కెట్ కు సంబంధించిన దాదాపుగా ఎనిమిదికోట్ల నుంచి పది కోట్ల వరకు బకాయి ఉండడంతో, రైతులు అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిననూ ప్రయోజనం లేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ వెంటనే చెల్లించాలని ఆయన రైతులు తరఫున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల పంటలు పండిస్తున్న రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించడంలోను, ఇన్సూరెన్స్ చెల్లించడంలోకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టడంలో అశ్రద్ధ వహిస్తున్నాయని, అందుకోసం రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు పైన ఉన్నదని రైతు సంఘం నాయకులు తెలిపారు. రైతులకు 50 సంవత్సరాలు పైబడిన వారికి పదివేల పెన్షన్ ఇవ్వాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పట్టుగూళ్ల రైతుల ఇన్సెంటివ్ చెల్లించని పక్షంలో రైతులను కలుపుకొని, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి హరివేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, ఏపీ చేనేత సంఘం నాయకులు వెంకటేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ చూపిన సాయిప్రియ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఈ నెలలో కేరళ రాష్ట్రంలోని తిరువూరులో జరిగిన 3.4.5లో వీ ఎస్ కె ఇండోర్ స్టేడియం 2 కే లో ఇండియా సౌత్ ఉమెన్స్ జూడో ఛాంపియన్షిప్ పోటీలలో ధర్మవరం ఆర్డిటీ జూడో క్లబ్ తరఫున పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సాయి ప్రియ కరాటేలో మంచి ప్రతిభను ఘనపరచడం జరిగిందని జూడో కోచ్ ఇనాయత్ భాష తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ కరాటేలో అండర్- 14, మైనస్ 32 క్యారెట్ లో పాల్గొని బ్రాంచ్ మెడల్ సాధించిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ బండారు ఆదినారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ వర కుమారి తో పాటు ఉపాధ్యాయ బృందం ఆ విద్యార్థిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఆదినారాయణ మాట్లాడుతూ విద్యార్థినీలకు క్రీడల్లో ఎంతవరకైనా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈనెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు భూపాల్ లో జరగబోయే ఆల్ ఇండియా జూడో ఛాంపియన్షిప్ లో సాయి ప్రియ పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కరాటే విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని రేగాటిపల్లి సొసైటీ భూములు

అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం పుట్టపర్తి లోని కలెక్టర్ బసంత్ కుమార్కు బిజెపి రూరల్ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు తుంపర్తి పరమేష్, చిలకం సూర్య నారాయణరెడ్డి, శేఖర్, పెద్దిరాజులు, మైనారిటీ నాయకుడు ఆటో రసీద్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగాటి పల్లి లోని సొసైటీ భూములు అత్యంత విలువతో కూడుకున్నవని, ఆ భూములను అధికార పార్టీ నాయకులు సొమ్ము చేసుకునే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు విన్నవించారు. ఆ సొసైటీ భూముల్లో పేదలకు ఇంటి పట్టాలను ఇవ్వాలని తెలిపారు. ఇంతకుమునుపే అధికార పార్టీ నాయకులు వారి పేర్ల మీద ఎకరాలకు ఎకరాలు ఆన్లైన్లో అప్లైడ్ చేయించుకున్న విషయాన్ని కూడా తెలపడం జరిగిందన్నారు. అప్పట్లోని ఆర్డిఓ, తాసిల్దార్, విఆర్వోలకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తెలిపారు. స్పందించిన కలెక్టర్ విచారణ చేసి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

యూనివర్సిటీ కోసం భూముల పరిశీలన

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని గౌని వారి పల్లి పంచాయతీ

పరిధిలో గల గౌని వారి పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ టి సి చేతన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బెస్ట్ ఇన్నోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కి మరింత భూమి అవసరం కావడంతో ప్రభుత్వానికి ప్రభుత్వ భూమి లీజుకు కావాలని కోరారు. దీంతో యూనివర్సిటీ ప్రతిపాదన మేరకు జిల్లా కలెక్టర్ భూమి పరిశీలనకు ఆదేశాలు జారీ చేయడంతో జాయింట్ కలెక్టర్ టిసి చేతన్, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, తాహసిల్దార్ రంగనాయకులు, సర్వేర్ తాతయ్య లు ప్రభుత్వ భూములను పరిశీలించారు. బెస్ట్ కళాశాల ప్రతినిధులతో ప్రభుత్వ భూమిని నిబంధనల మేరకు,లీజుకు ఇవ్వడానికి జాయింట్ కలెక్టర్ చేతన్ సమీక్షించారు, కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జనసేన పార్టీలో మూడవ విడత కింద క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం చేసుకోవడం వలన ఐదు లక్షల వరకు జీవిత బీమా సౌకర్యము, 50 వేల రూపాయల మెడికల్ ఖర్చులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదుపాయం వల్ల ప్రతి జనసేన నాయకుడు, కార్యకర్త కుటుంబానికి భరోసాంగా ఉంటుందనే ఉద్దేశంతోనే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో సభ్యత్వం నమోదు చేసుకున్న వారు కూడా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన డ్రైవర్లు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలో కొత్తచెరువు బండ్లపల్లి గ్రామాలలో వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ చేయడానికి అర్హులైన డ్రైవర్లు దరఖాస్తు చేసుకోవాలని సి ఎస్ డిటి అనిల్ కుమార్ తెలిపారు. కొత్తచెరువులో షాప్ నంబర్ 1 2 3 4 5 6 7 8 ఈ షాపుల రేషన్ లబ్ధిదారులకు నిత్యవసర సరుకులను ప్రతినెల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తులు తాహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలి అన్నారు. వీరికి నెలకు 18వేల జీతం ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు వీటికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రుసుము వసూలు చేయుటకు బహిరంగ వేలం

విశాలాంధ్ర-కదిరి: కదిరి పురపాలక సంఘం పరిధిలో మార్చి 2వ తేదీ నుండి మార్చి 16వరకు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం చుట్టూ ఉన్న అంగళ్ల రుసుము వసూలు చేయడానికి ఈనెల 15న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు తెలిపారు.ఈ నెల 15న ఉదయం 11గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద మూడు లక్షల రూపాయలు చెల్లించి వేలంలో పాల్గొన వచ్చునని ఆయన తెలిపారు.

భారీ ఎత్తున గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా నిఘా విభాగపు సిబ్బంది ముదిగుబ్బ ఎస్సై హేమంత్ కుమార్,పట్నం ఎస్సై శరత్చంద్ర ఆధ్వర్యంలో గంజాయిని భారీ ఎత్తున పట్టుకున్నారు. బుధవారం నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 36 కేజీల గంజాయి 36 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా అదనపు ఎస్పీ రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పి విలేకరులతో మాట్లాడుతూ గంజాయితో పట్టుబడిన పదిమంది ముఠా సభ్యులను వద్దనుండి 36 కేజీల గంజాయి 36వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముదిగుబ్బ రైల్వే స్టేషన్లో రైలు దిగుతున్న పదిమందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 18 ప్యాకెట్లు ఒక్కొక్కటి రెండు కేజీలు చొప్పున, గంజాయిని గుర్తించి వారిని అక్కడే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిలో రెండు గ్రూపులు ఉన్నాయని ఒకదానికి సాకే గణేష్ మరొక దానికి వనం నగేష్ ప్రాతినిధ్యం వహిస్తూ ఉన్నారని వీరితోపాటు వీరభద్రయ్య సరోజ ఆవుల రమణమ్మ సీన ఆంజనేయులు ,మిథున్ , కలసి తుని వద్ద గంజాయి ఒక్కొక్క కేజీ 3000 రూపాయలతో కొనుగోలు చేసి మరొక బృందానికి 6000 రూపాయలకు అమ్ముతున్నట్లు తెలిపారు. పక్కా సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక పుట్టపర్తి ,కొత్తచెరువు, బుక్కపట్నం ,తదితర ప్రాంతాల్లో యువకులు విద్యార్థులు గంజాయికి బానిస కాకుండా కళాశాలలో పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గంజాయి పూర్తిగా నిర్మూలన కొరకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు, అక్రమ రవాణా, కొనుగోలు, తదితర విషయాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎస్ డి పి ఓ హుస్సేన్ పీరా, ఎస్ బి సి ఐ రవీందర్ రెడ్డి, ముదిగుబ్బ సీఐ కంబగిరి రాముడు, ఎస్బి సిబ్బంది, ఎస్ ఓ జి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు ప్రభుత్వం పట్ల అసంతృప్తి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: జగన్ మోహన్ రెడ్డి పని అయిపోయిందని వైకాపా నాయకులు,

కార్యకర్తలు కాంగ్రెస్ లోకి రావాలని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ముదిగుబ్బ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ తులసి రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైకాపా చిత్తుచిత్తుగా ఓడిపోతుందని, ఈలోపలే జగన్ జైలుకు కూడా పోవచ్చు అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారని, రైతులు రగిలిపోతున్నారని, మహిళలు మందుబాబులు మండిపడుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్లు కసితో ఉన్నారు, సర్పంచులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జ్ అశ్వత్థ, ముదిగుబ్బ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నిసార్ అహమ్మద్, బి ప్రభాకర్, శ్రీహరి ప్రసాద్, రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, చెన్నకేశవ, శివయ్య, వెంకటేష్, నాగరాజ్ యాదవ్, బద్రీనాథ్, నారాయణస్వామి, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర - అగళి : రైతులు చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలని పౌర సరఫరాల సంస్థ మేనేజర్ నారాయణ నాయక్ తెలిపారు మండల పరిధిలోని ఇరిగేపల్లి రైతు భరోసా కేంద్రం లో చిరుధాన్యాల సేకరణపై బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా పౌర సరఫరా అధికారి అశ్వత నారాయణ నాయక్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన చిరుధాన్యాల రాగి మొక్కజొన్న తదితర పంటలను రైతు భరోసా కేంద్రాల్లో సేకరిస్తారన్నారు ప్రభుత్వం మద్దతు ధరతో విక్రయిస్తున్న నేపథ్యంలో రైతులు బయట మార్కెట్లో తక్కువ ధరలకు అమ్మి నష్టపోకూడదని రైతులకు సూచించారు. ఏడిఏ కృష్ణ మినన్ వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ వ్యవసాయ క్షేత్ర సహాయకులు రైతులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల విదేశీ చదువుల పై ప్రభుత్వం కపట ప్రేమ

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన పేద విద్యార్థులకు విదేశీ విద్య అందరిని ద్రాక్ష పండుగ మారిందని సత్యసాయి జిల్లా టిడిపి బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మాజీ మండల అధ్యక్షులు అమరేంద్ర పేర్కొన్నారు. బుధవారం అమరేంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు వినతి పత్రాన్ని బుధవారం స్థానిక తాహసిల్దార్ కు అందజేశారు. మండల తెదేపా ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప, ఆంజనేయులు, నాగ సుబ్రమణ్యం, చలపతి,నారాయణ, ఆది, గుడిబండ ముత్యాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు బుధవారం పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేయడానికి నిరసిస్తూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, వినతిపత్రాన్ని సమర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి, నిరసన తెలిపారు. అనంతరం మండల తహసీల్దార్ సువర్ణ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వర్థప్ప, హుజూర్, సాయి ప్రసాద్, జావిద్, బోయ గాయత్రి, అంద్రూస్, పెద్దన్న, నరసింహులు, సయ్యద్, వెంకటేష్, బోయ అనిల్ కుమార్, దోని లక్ష్మీనారాయణ, హర్షద్ అలీ, శంకర్, ఉపాధ్యక్షులు శ్రీహరి, వి. శ్రీనివాసులు, కె.ప్రభాకర్, , గొల్ల నాగరాజు, శరత్ కుమార్, గోపి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పుట్టపర్తి : నిబంధనలు విరుద్ధంగా విదేశీ విద్యకు బడుగు బలహీన వర్గాలకు ఈ ప్రభుత్వం మోసం, దగా చేసిందని టిడిపి నాయకులు విమర్శించారు. బుధవారం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు వాల్మీకి సాధికారిక జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో డిఆర్ఓ కొండయ్య వినతి పత్రం అందజేశారు.టిడిపి జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ, బీసీ సెల్ నాయకులు కోడవగాని పల్లి శివ, బండ్లపల్లి రాజు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మాల మనోహర్, కప్పల బండ సర్పంచ్ పెద్దన్న, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రంగయ్య, వాల్మీకి సాధికారిక సమితి రాష్ట్ర సభ్యుడు గిరిధర్ గౌడ్, జయరాం పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోరంట్ల: జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి అదేశాల మేరకు...వైసీపీ మూడునర్రేళ్ళ పాలనలో పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ...గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోరంట్ల మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనతో పాటు డిప్యూటీ తహసిల్దార్ రెడ్డి శేఖర్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బీ వేణుగోపాల్,మాజీ ఉప సర్పంచ్ సుబ్బరాయుడు,శ్రీనివాసులు,జయరామ్,రవినాయక్,ఉమర్ ఖాన్,అమానుల్ల,చాకల రామచంద్ర, నరేంద్ర రాయల్,సోమశేఖర్, గాది మల్లికార్జున, శ్రీనివాసులు,నరేష్ యాదవ్,కార్తిక్, మనీ శేఖర్ రెడ్డి తో పాటు గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- చిలమత్తూరు: మండల కేంద్రంలో టిడిపి పార్టీ నాయకులు బుధవారం రెవిన్యూ కార్యాలయంలో ఆర్ ఐ దుర్గేష్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ పెదవిద్యార్థులు విదేశాల్లో చదువు కావాలనే ఆశలను వైస్సార్సీపీ ప్రభుత్వం నిరుగారుస్తోందని టిడిపిపార్టీ హిందూపురం అసెంబ్లీ బిసి సెల్ అధ్యక్షులు బాలాజీ విమర్శించారు.రాష్ట్ర మాజీ కార్యదర్శి ఆంజనప్ప, మండల కన్వీనర్ రంగా రెడ్డి, రైతు అసెంబ్లీ శ్రీనివాసరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి నందిషప్ప, మాజీ సర్పంచ్ అశ్వర్థప్ప,జయచంద్ర,రఫీక్,సర్పంచ్ బయపరెడ్డి, మగ్గం అదినారాయణ, సెల్ అధ్యక్షులు సజ్జప్ప, వేమన్నారాయణ, మాజీ ఎంపీటీసీ శివ, ముద్దన్న,మురళి, నారాయణప్ప, పాల్గొన్నారు.

నేడే షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పదవ వార్డులో గురువారం ఉదయం 10 గంటలకు ధర్మవరం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా నూతన కూరగాయల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్ ను వారి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1. 79 ఎకరాలలో 8 కోట్ల వ్యయంతో ఈ నూతన కూరగాయల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. కేవలం 13 నెలల వ్యవధి కాలంలోనే 102 గదులు 51 నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం పదవ వార్డు కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు మాట్లాడుతూ కనీ, విని ఎరుగని రీతిలో ఈ నూతన కాయగూరల మార్కెట్ తోపాటు షాపింగ్ కాంప్లెక్స్ భవనాలు ఏర్పడటం వలన చిన్న, పెద్ద వ్యాపారస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వారి జీవన విధానానికి ఇది అత్యంత ప్రాధాన్యత ఇస్తుందనీ తెలిపారు. పట్టణంలోని రెండు లక్షల జనాభా ఉందని, వీరందరికీ నాణ్యమైన కాయగూరలు లభ్యమయ్యే ప్రదేశం ఇదేనని వారు తెలిపారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల యొక్క కృషి ఫలితమే, నేడు చిన్న, పెద్ద వ్యాపారస్తులకు పెద్దపీటగా మారడం శుభదాయకమన్నారు. ఈ నూతన కాయగూరల మార్కెట్ నిర్మాణ కార్యక్రమానికి సహకరించిన వ్యాపారస్తులందరికీ కూడా పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కావున పట్టణ కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు, కోఆప్షన్ నెంబర్లు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు గడపగడపకు కార్యక్రమం

విశాలాంధ్ర - అగళి : మండలపరిధిలోని నరసం బూది గ్రామపంచాయతీ పరిధిలో ని గ్రామాల్లో గురువారం ఉదయం8:30 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండలపార్టీ కన్వీనర్ మహీంద్రా సోషల్ మీడియా కన్వీనర్ లింగరాజు తెలిపారు.శాసనసభ్యులు డాక్టర్ తిప్పేస్వామి హాజరౌతున్న ఈకార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సచివాలయ సిబ్బంది మరి అన్ని శాఖలప్రభుత్వ అధికారులు, రేషన్ షాప్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు, మండల స్థాయి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

నవోదయ ప్రవేశాలకు గడువు పొడగింపు

విశాలాంధ్ర-లేపాక్షి : జవహర్ నవోదయ విద్యాల యంలో 6వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఫిబ్రవరి 8వ తేది వరకు గడువు పొడగించినట్లు ప్రిన్సిపాల్ నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ విద్యాలయాల్లో 2023-2024 విద్యాసంవత్సరానికి ప్రవేశం కోసం నిర్వహించే ఆన్లైన్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 15వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించిన విషయం విధితమే. కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా దరఖాస్తు చేసుకోవడానికి గడువు పొడిగించడం జరిగిందన్నారు. జిల్లా వాసులు ఈ అవకాశంను సద్వినియోగం చేసకోవాలన్నారు.

గ్రామ సచివాలయం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - నల్లమాద : మండల పరిధిలోని గోపేపల్లిలో నిర్వహించిన

సచివాలయాన్ని మసకవంక పల్లిలో ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చంద్ర, సీపీఐ నాయకులు బుధవారం సర్వసభ్య సమావేశం లో ఎంపీడీఓ రామచంద్రారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మసకవంక పల్లి లో నిర్వహించాలని తెలిపారు. గ్రామ సచివాలయం గోపిపల్లిలో వుండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంచాయతీ పరిధిలో సచివాలయం ఉండాలని చెప్పి తీర్మానం చేశారని, మూలప్ప గారి పల్లి, మసక వంకపల్లి గ్రామస్తులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది అందరూ కూడా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా మసకవంకపల్లి గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందాలంటే ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పీవీ రమణ, డి నాగేంద్ర, నంజప్ప, పాల్గొన్నారు.

ఆర్థిక సాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఉపేంద్ర రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా సమాచారాన్ని అందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బుధవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి తన వంతుగా 50వేల రూపాయల ను ఆర్థిక సహాయాన్ని వారు అందజేశారు. మీ కుటుంబానికి పార్టీ అన్న వేల అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఇదే గ్రామంలో బీసీ కాలనీలో నూతనంగా నిర్మించబోయే రామాలయం దేవాలయమునకు తన వంతుగా 50వేల రూపాయల విరాళం తో పాటు ఎమ్మెల్యే నిధుల కింద ఐదు లక్షల రూపాయల చెక్కును కూడా ఆలయ కమిటీ ఎమ్మెల్యే కేతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి ఎమ్మెల్యే భార్య సుప్రియ పట్టణంలోని 36 వ వార్డు కొత్తపేట అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద ఉన్న మీసేవ కేంద్రం వద్ద నుంచి ఇంటింటికి గడపగడపకు అనే కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా మార్ట్ ద్వారా ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర-బత్తలపల్లి: మహిళా సంఘాల సభ్యులందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న భారతీ చేయూత మహిళా మార్ట్ ద్వారా మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం బత్తలపల్లి మండల కేంద్రంలోని తాడిపత్రి రోడ్ లో మహిళా సంఘాల సభ్యులే పెట్టబడిదారులుగా 22 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన భారతీ చేయూత మహిళా మార్ట్ ని ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ప్రారంభించారు. అనంతరం వారుమార్ట్ ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఏంపిడివో సాయిమనోహర్, డిఆర్డిఏ పిడి నరసయ్య, కురుబ కార్పొరేషన్ చైర్మన్ కే, సూర్యప్రసాద్ బాబు, జడ్పిటిసి కోటి సుధ, ఎంపీపీ జి.వనజ, మహిళా మార్ట్ ప్రతినిధులు రామాంజనమ్మ, ప్రభ కుమారి, ఈశ్వరమ్మ, మహిళా సంఘాల సభ్యులు, మండల అధికారులు, పాల్గొన్నారు.

విద్యార్థుల నడుమ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఆరవ వార్డు కౌన్సిలర్ కాచర్ల లక్ష్మి, కాచర్ల అంజి దంపతుల కుమార్తె కాచర్ల యశస్విని జన్మదిన వేడుకలు పట్టణంలోని సంజయ్ నగర్ బిఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. మామూలుగా కుటుంబంలోని ఎవరైనా పుట్టినరోజు వేడుకలు అక్కడే జరుపుకుంటారు. కానీ తాను చదువుకున్న పాఠశాల లో, విద్యార్థులు, ఉపాధ్యాయుల నడుమ జరుపుకోవాలని ఆ విద్యార్థి యశస్విని కోరికను తల్లిదండ్రులు తీర్చడం జరిగింది. ప్రస్తుతం కాచర్ల యశస్విని 14వ పుట్టినరోజును తాను చదువుకుంటున్న బిఎస్సార్ మున్సిపల్ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువు తున్నది. పాఠశాల లోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల నడుమ కేకును కట్ చేసిన పిదప, అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విధంగా పుట్టినరోజు వేడుకను పాఠశాలలో నిర్వహించుకోవడం పట్ల హెడ్మాస్టర్ ఉమాపతి, ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం మండల పరిధిలోని గోట్లురు అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, శివాలయాల్లో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, దాదాపు 2000 మందికి అన్నదానం నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తల్లిదండ్రులు తెలియజేశారు.

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన జగన్

విశాలాంధ్ర - కొత్తచెరువు : రాష్ట్రంలో సబ్సిడీ పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేశాడని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పోతులకుంట గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ప్రతి ఇంటా తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు వెంకటరమణ అప్ప,రమేష్రెడ్డి, సూర్యనారాయణ, బైరాపురం సర్పంచ్ రవికుమార్, మాజీ ఎంపీటీసీ సుధాకర్, సురేష్, టిడిపి నాయకులు నాగేంద్రప్రసాద్, సైకిల్ షాప్ బాబా, ఇద్రైతుల్లా, మౌలా సాబ్, నరసింహులు, నల్లమాడ శంకర్, సుబ్రహ్మణ్యం, మాధవి, నాగమణి, రాధా పాల్గొన్నారు.